# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण

EXTRAORDINARY

అసాధరణ

भाग XVI अनुभाग 1

**Part XVI Section 1**

భాగము XVI అనుభాగము 1

प्राधिकरण द्वारा प्रकाशित

**PUBLISHED BY AUTHORITY**

ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १<br>**No.1**<br>సంఖ్య 1 | नई दिल्ली<br>**New Delhi**<br>న్యూఢిల్లీ | गुरूवार<br>**Thursday**<br>గురువారం | १२ दिसंबर, २०१९<br>**12 December, 2019/20**<br>12 డిసెంబర్, 2019/20 | मार्गशीरा<br>**Margashira**<br>మార్గశిర | खंड<br>**Vol. I**<br>సంపుటము.1 |


MINISTRY OF LAW AND JUSTICE

(LEGISLATIVE DEPARTMENT)

New Delhi, th November, 2019

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Petroleum and Minerals Pipelines (Acquisition of Right of User in Land) Act, 1962 (50 of 1962), (2) The National Food Security Act, 2013 (20 of 2013) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Text thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Text (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

(శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) పెట్రోలియం మరియు ఖనిజముల పైపులైనుల (భూ వినియోగదారుల హక్కును అర్జించు) చట్టము, 1962 (1962లోని 50వ చట్టము), (2) జాతీయ ఆహార భద్రత చట్టము, 2013 (2013లోని 20వ చట్టము) యొక్క తెలుగు అనువాదమును రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదమును ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# పెట్రోలియం మరియు ఖనిజముల పైపులైనుల (భూ వినియోగదారుల హక్కును ఆర్జించు) చట్టము, 1962.

## (1962లోని 50వ చట్టము)

(7 డిసెంబరు, 1962)

[1] [పెట్రోలియం మరియు ఖనిజముల రవాణాకు, పైపులైనులను వేయుటకు] భూ వినియోగదారుల హక్కును ఆర్జించుటకు మరియు అందుకు సంబంధించిన విషయములను నిబంధించుటకైన చట్టము.

భారత గణరాజ్యపు పదమూడవ సంవత్సరములో పార్లమెంటు ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

1. (1) ఈ చట్టమును [2][పెట్రోలియం మరియు ఖనిజముల పైపులైనుల] (భూ వినియోగదారుల హక్కును ఆర్జించు) చట్టము, 1962 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు వర్తింపు.

(2) ఇది, జమ్ము మరియు కాశ్మీరు రాజ్యము మినహా యావత్ భారత దేశమునకును విస్తరించును.

(3) ఇది ప్రథమత: పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తర్ ప్రదేశ్ మరియు గుజరాత్ రాజ్యములన్నింటికీ మరియు ఢిల్లీ సంఘరాజ్యక్షేత్రమునకు వర్తించును మరియు కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా ఇతర రాజ్యము లేదా సంఘరాజ్యక్షేత్రమునకు కూడా వర్తించునని ప్రఖ్యానించవలెను మరియు ఆ అధిసూచనలో నిర్దిష్టపరచబడు నట్టి అమలు తేదీ నుండి మరియు అటు తరువాత ఈ చట్టపు నిబంధనలను

---

1. 1977లోని 13వ చట్టపు 2వ పరిచ్ఛేదము ద్వారా "పెట్రోలియం పైపులైనులను వేయుటకు" అను పదములకు బదులుగా 03.02.1977 నుండి ఉంచబడినది.

2. అదే చట్టపు 3వ పరిచ్ఛేదము ద్వారా "పెట్రోలియం పైపులైనులు" అను పదములకు బదులుగా 03.02.1977 నుండి ఉంచబడినది.

ఆ రాజ్యము లేదా సంఘరాజ్యక్షేత్రమునకు తదను సారముగా వర్తింపచేయవలెను.

నిర్వచనములు.

2. ఈ చట్టములో సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,-

(ఎ) "సమర్థ ప్రాధికార• సంస్థ" అనగా ఈ చట్టము క్రింద సమర్థ ప్రాధికారము యొక్క కృత్యములను నిర్వర్తించుటకు కేంద్ర ప్రభుత్వముచే, అధికారిక రాజ పత్రములో అధిసూచన ద్వారా ప్రాధీకృత మొసగబడినట్టి ఎవరైన వ్యక్తి లేదా ప్రాధికార సంస్థ అని అర్థము [1][మరియు ఈ చట్టము క్రింద సమర్థ ప్రాధికార సంస్థ యొక్క అన్ని లేదా ఏవేని కృత్యములు నిర్వర్తించుటకు అధిసూచనలో నిర్దిష్టపరచబడిన అదే ప్రాంతమునకు లేదా వేరు వేరు ప్రాంతములకు వేరు వేరు వ్యక్తులను లేదా ప్రాధికార సంస్థలకు ప్రాధికార మొసగవచ్చును];

(బి) "కార్పొరేషను" అనగా ఏదైనా కేంద్ర, ప్రొవిన్షియలు చట్టము లేదా రాజ్య చట్టము క్రింద ఏర్పాటు చేయబడిన ఏదైనా నిగమ నికాయము అని అర్థము మరియు అందులో,-

(i) కంపెనీల చట్టము, 1956 (1956లోని 1వ చట్టము) క్రింద రూపొందించబడిన మరియు రిజిస్టరు చేయబడిన ఒక కంపెనీ; మరియు

(ii) భారతదేశపు ఏదైనా భాగములో ఇదివరకటి నుండి అమలులో ఉన్న కంపెనీలకు సంబంధించిన ఏదైనా శాసనము క్రింద రూపొందించబడిన మరియు రిజిస్టరు చేయబడిన ఒక కంపెనీ చేరియుండును;

---

1. 1977లోని 13వ చట్టపు 4వ పరిచ్ఛేదము ద్వారా 03.02.1977 నుండి చొప్పించబడినది.

[1][(బిఎ) ''ఖనిజములు'' అనుపదమునకు గనుల చట్టము, 1952లో (1952 లోని 35వది) ఒసగబడిన అర్థమునే కలిగి ఉండును మరియు ఖనిజ తైలములు మరియు పేర్చబడిన ఇసుక చేరి యుండును. అయితే పెట్రోలియం చేరి ఉండదు;]

(సి) ''పెట్రోలియం'' అనగా పెట్రోలియం చట్టము, 1934 (1934లోని 30వ చట్టము)లో ఒసగబడిన అర్థమునే కలిగి ఉండును మరియు సహజ వాయువు మరియు శుద్ధి చేయబడిన వాయువు చేరి యుండును;

(డి) ''విహితపరచబడిన'' అనగా ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

3. (1) కేంద్ర ప్రభుత్వము, ప్రజాహితము దృష్ట్యా అవసరమని తలచినచో పెట్రోలియం [2][లేదా ఏదైనా ఖనిజమును] ఒక ప్రాంతము నుండి మరొక ప్రాంతమునకు రవాణా చేయుట కొరకు ఆ ప్రభుత్వము లేదా ఏదైనా రాజ్య ప్రభుత్వముచే లేదా కార్పోరేషన్‌చే పైపులైనులు వేయవలసి ఉన్నదని మరియు అట్టి పైపులైనులు వేయు ప్రయోజనము కొరకు అట్టి పైపులైనులు వేయవలసియున్న ఏదైనా భూమిపై వినియోగదారుని యొక్క హక్కును అర్జించుట అవసరమని భావించినపుడు, ఆ ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా దానిలోని వినియోగదారుని హక్కును అర్జించుటకై తన ఉద్దేశమును ప్రకటించవచ్చును.

ఆర్జించుట కొరకు అధిసూచన యొక్క ప్రచురణ.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రతి అధిసూచనలో అట్టి భూమి యొక్క సంక్షిప్త వివరణ ఇవ్వవలెను.

---

1. 1977లోని 13వ చట్టపు 4వ పరిచ్ఛేదము ద్వారా 03.02.1977 నుండి చొప్పించబడినది.

2. 1977లోని 13వ చట్టపు 5వ పరిచ్ఛేదము ద్వారా 03.02.1977 నుండి చొప్పించబడినది.

(3) సమర్థ ప్రాధికార సంస్థ ప్రచురించవలసియున్న అధిసూచన యొక్క సారాంశమును విహితపరచబడునట్టి స్థలములోను మరియు అట్టి రీతిలోను ఉండునట్లు చూడవలెను.

సర్వే మొదలగు వాటి కొరకు భూమిలో ప్రవేశించుటకు అధికారము.

4. 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన జారీ చేయబడిన మీదట, కేంద్ర ప్రభుత్వము లేదా రాజ్య ప్రభుత్వము లేదా కార్పొరేషనుచే ప్రాధీకృతమీయబడిన ఎవరేని వ్యక్తి మరియు అతని సేవకులు మరియు పనివారల (కార్మికుల)తో పెట్రోలియం [1][లేదా ఏదైనా ఖనిజమును] రవాణా చేయుటకై ప్రతిపాదించిన పైపులైనులను వేయుటకు శాసనబద్ధమై ఉండవలెను, అవేవనగా,–

(ఎ) అధిసూచనలో నిర్దిష్టపరచబడిన ఏదైనా భూమిలో ప్రవేశించుటకు మరియు సర్వే చేయుటకు మరియు సమతలములను తీసుకొనుటకు;

(బి) నేల అడుగు పొరలలోనికి త్రవ్వుట మరియు బోరు వేయుటకు;

(సి) ఉద్దేశించిన మార్గపు (లైను) పనిని ఏర్పాటు చేయుటకు;

(డి) అట్టి స్థాయిలు, హద్దులకు గుర్తులు పెట్టుట మరియు మార్గమునకు గుర్తులు పెట్టుట మరియు కందకములను త్రవ్వుటకు;

(ఇ) ఇతర విధముగా సర్వేను మరియు సమతలములను తీసుకొనుటకు మరియు హద్దులను మరియు మార్గపు గుర్తులను పెట్టుటను పూర్తి చేయలేమని భావించినపుడు, కోతకోయని పైరు యొక్క ఏదేని భాగమును, కంచెను లేదా అడవిని నరుకుటకు మరియు చదును చేయుటకు; మరియు

---

1. 1977లోని 13వ చట్టపు 6వ పరిచ్ఛేదము ద్వారా 03.02.1977 నుండి చొప్పించబడినది.

(ఎఫ్) సదరు భూమిలో పైపులైనులు వేయుట అవసరమని కనుగొనుటకు ఇతర చర్యలను చేపట్టుట:

అయితే, ఈ పరిచ్ఛేదము క్రింద తన అధికారములను వినియోగించునట్టి వ్యక్తి లేదా అతని యొక్క ఎవరేని సేవకుడు లేదా పనివారలు (కార్మికులు) అట్టి భూమికి సాధ్యమైనంత తక్కువ నష్టము లేక హాని కలుగునట్లు చూడవలెను.

5. (1) భూమిలో హితము కలిగిన ఏ వ్యక్తియైనను, 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన జారీ చేయబడిన తేదీ నుండి ఇరవై ఒక్క దినముల లోపల సదరు భూమిలో పైపులైను వేయుటకు తన ఆక్షేపణను తెలియజేయవలెను. ఆక్షేపణలను ఆకర్ణించుట.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింది ప్రతీ ఆక్షేపణ, వ్రాతమూలకముగా సమర్థ ప్రాధికార సంస్థకి సమర్పించవలెను మరియు తమ ఆక్షేపణకు సంబంధించిన ఆధారములను తెలియజేయవలెను. సమర్థ ప్రాధికార సంస్థ ఆక్షేపణ దారునికి స్వయంగా గాని లేదా న్యాయవృత్తిదారు ద్వారా గాని విన్నవించుకొనుటకు తగిన అవకాశము నీయవలెను మరియు వారి నుండి అన్ని అట్టి ఆక్షేపణలు ఆకర్ణించిన మీదట మరియు తాను అవసరమని భావించునట్టి తదుపరి దర్యాప్తు జరిపిన తరువాత సమర్థ ప్రాధికార సంస్థ సదరు ఆక్షేపణలను అనుమతించడమో లేదా తిరస్కరించడమో చేయవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద సమర్థ ప్రాధికారి చేయునట్టి ఏదైనా ఉత్తరువు అంతిమమైనదై ఉండును.

6. (1) 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నిర్దిష్టపరచబడిన కాలావధి లోపల సమర్థ ప్రాధికారి ఎటువంటి ఆక్షేపణలు అందని యెడల లేదా ఆ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింది ఆక్షేపణలను సమర్థ ప్రాధికారి అంగీకరించనపుడు, ఆ ప్రాధికారి, సాధ్యమైనంత వెంటనే, 3వ పరిచ్ఛేదపు వినియోగదారుని హక్కు అర్జన యొక్క ప్రఖ్యానము.

ఉప-పరిచ్ఛేదము (1) క్రింద [1][అధిసూచనలో వివరించిన భూమి విషయములో ఒక నివేదికను, లేదా అట్టి భూమి యొక్క వివిధ భాగముల విషయములో వేరు వేరు నివేదికలను, తన వద్దగల ప్రొసీడింగుల యొక్క రికార్డును జతపరచి, ఆక్షేపణలపై తన యొక్క సిఫారసులతో పాటు ఆ ప్రభుత్వ నిర్ణయం కొరకు కేంద్ర ప్రభుత్వమునకు పంపవలెను] మరియు అట్టి నివేదిక అందిన మీదట కేంద్ర ప్రభుత్వము [2][పెట్రోలియం లేదా ఏదైనా ఖనిజము యొక్క రవాణాకు ఏదైనా పైపులైను వేయుటకు అట్టి భూమి అవసరమని సంతృప్తి చెందిన యెడల, ఆ పరిచ్ఛేదము క్రింద సమర్థ ప్రాధికారి సమర్పించిన నివేదిక లేదా వేరు వేరు నివేదికల విషయంలో అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా భూ వినియోగదారుని హక్కును ఆర్జించుటకు ప్రఖ్యానము చేయవచ్చును మరియు 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జారీ చేయబడిన అధిసూచనలో వివరించిన భూమి యొక్క వివిధ భాగముల విషయంలో ఆయా సమయములందు వేరు వేరు ప్రఖ్యానములు చేయవచ్చును].

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రఖ్యానమును ప్రచురించబడిన మీదట, [1][అందులో నిర్దిష్టపరచబడిన భూమిలోని] వినియోగదారుని యొక్క హక్కు ఋణాధి భారములు లేకుండా కేంద్ర ప్రభుత్వములో సంపూర్ణముగా నిహితముకావలెను.

(3) ఏదైనా భూమి విషయంలో 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన జారీ చేయబడినపుడు, కానీ [1][ఈ పరిచ్ఛేదము క్రింద ఆ

---

1. 1977లోని 13వ చట్టపు 7వ పరిచ్ఛేదములోని "తదనుసారంగా కేంద్ర ప్రభుత్వమునకు నివేదికను సమర్పించ వలెను" అను పదములకు బదులుగా 03.02.1977 నుండి ఉంచబడినది.

2. 1977లోని 13వ చట్టపు 7వ పరిచ్ఛేదము ద్వారా 03.02.1977 నుండి చొప్పించబడినది.

అధిసూచన వర్తించునట్టి భూమి యొక్క ఏదైనా భాగము విషయములో సదరు అధిసూచన జారీ తేదీ నుండి ఒక సంవత్సర కాలావధి లోపల ఎట్టి ప్రఖ్యానము చేయబడనపుడు,] సదరు కాలావధి ముగిసిన మీదట ఆ అధిసూచన అమలును కోల్పోతుంది.

[1][(3ఏ) పెట్రోలియం పైపులైనుల (భూ వినియోగదారుని హక్కు ఆర్జన) సవరణ చట్టము, 1977 ప్రారంభమైన తరువాత, 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద జారీ చేయబడిన అధిసూచన వర్తించునట్టి ఏదైనా భూమి విషయంలో, అట్టి ప్రచురణ తేదీ నుండి మూడు సంవత్సరములు ముగిసిన మీదట ఎట్టి ప్రఖ్యానము చేయరాదు.]

(4) ఉప-పరిచ్ఛేదము (2)లో ఏమి ఉన్నప్పటికిని, కేంద్ర ప్రభుత్వము తాను విధించుటకు సబబని భావించునట్టి నిబంధనలు మరియు షరతులకు అధ్యధీనమై, పైపులైను వేయుటకైన భూమి వినియోగదారుని హక్కు కేంద్ర ప్రభుత్వమునందు నిహితమగుటకు బదులుగా, ప్రఖ్యానము యొక్క ప్రచురణ తేదీన లేదా ఆదేశములో నిర్దిష్టపరచినట్టి ఇతర తేదీన పైపులైనులు వేయుటకు ప్రతిపాదించబడిన రాజ్య ప్రభుత్వములో లేదా కార్పోరేషనులో నిహితమగునని వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా ఆదేశించవచ్చును మరియు అటు పిమ్మట భూమి పై వినియోగదారుని యొక్క హక్కు, అట్టి విధించబడిన నిబంధనలు మరియు షరతులకు అధ్యధీనమై ఋణాధి భారములన్నింటి నుండి విముక్తమై ఆ రాజ్య ప్రభుత్వము నందు లేదా సందర్భానుసారంగా కార్పోరేషనునందు నిహితమగును.

1. అదే చట్టపు 7వ పరిచ్ఛేదము ద్వారా 03.02.1977 నుండి చొప్పించబడినది.

కేంద్ర ప్రభుత్వము లేదా రాజ్య ప్రభుత్వము లేదా కార్పొరేషను పైపులైనులను వేయుట.

7. (1) 6వ పరిచ్ఛేదము క్రింద ఏదేని భూ వినియోగదారుని హక్కు కేంద్ర ప్రభుత్వము లేదా ఏదైనా రాజ్య ప్రభుత్వము లేదా కార్పొరేషను క్రింద నిహితమైనపుడు,-

(i) కేంద్ర ప్రభుత్వము లేదా అట్టి రాజ్య ప్రభుత్వము లేదా సందర్భానుసారం కార్పొరేషనుచే ప్రాధీకృత మొసగబడిన ఎవరైనా వ్యక్తి మరియు అతని సేవకులు మరియు పనివారలు (కార్మికులు), భూమిలో ప్రవేశించుటకు మరియు పైపులైనులు వేయుటకు లేదా అందుకు అవసరమైన ఏదైనా ఇతర పనులు చేపట్టుటకు న్యాయ సమ్మతమై ఉండును:

అయితే, ఈ క్రింది సందర్భములలో పైపులైను వేయరాదు,-

(ఎ) 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన ప్రచురించబడిన తేదీకి ముందు వెంటనే నివాస సంబంధ ప్రయోజనముల కొరకు ఉపయోగించబడిన ఏదైనా భూమి;

(బి) సదరు తేదీకి ముందు వెంటనే అస్తిత్వములోని ఏదైనా శాశ్వత కట్టడము ఉన్నట్టి ఏదైనా భూమి;

(సి) నివాస గృహమునకు అనుబంధముగా ఉన్నట్టి ఏదైనా భూమి; లేదా

(డి) భూ ఉపరితలము నుండి ఒక మీటరు కంటే తక్కువలోతులో ఉన్న ఏదైనా భూమి;

[1][(iఎ) పెట్రోలియం రవాణాకు పైపులైనులు వేయుట కొరకు, అట్టి భూమిని ఉపయోగించుటకు ఏదేని ఖనిజ రవాణాకు పైపులైనులు వేయుట కొరకు, కేంద్ర ప్రభుత్వము లేక సదరు రాజ్య ప్రభుత్వము లేక కార్పోరేషనుచే ప్రాధికారమీయబడిన ఎవరేని వ్యక్తి కొరకు న్యాయసమ్మతము అగును మరియు ఏదేని భూమిలో ఉపయోక్తని హక్కు ఏదేని ఖనిజము రవాణా కొరకు పైపులైను వేయుటకు నిహితము చేయబడినదో అట్టి వ్యక్తి కొరకు పెట్రోలియం లేదా ఏదేని ఇతర ఖనిజ రవాణాకు పైపులైనులు వేయుటకు ఆ భూమిని వినియోగించుట న్యాయ సమ్మతము అగును; మరియు]

(ii) సదరు భూమిని, అట్టి భూమిలో కేవలం పైపులైనును వేయుటకు మరియు ఏవైనా అట్టి పైపులైనులను నిర్వహించుట, పరీక్షించుట, మరమ్మతులు చేయుట, మార్చుట, లేక తొలగించుటకు లేదా పైన పేర్కొనబడిన ప్రయోజనములలో ఏవైనా ఇతర అవసరమైన వాటిని చేయుటకు లేదా అట్టి పైపులైనుల వినియోగమునకు మాత్రమే ఉపయోగించవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (i)లోని వినాయింపు లోనున్న పేరాగ్రాఫ్ (బి) లేక (సి)లో నిర్దిష్టపరచబడిన ఏవైనా విషయములకు సంబంధించి ఏదైనా వివాదము ఉత్పన్నమైనచో, వివాదమును సమర్థ ప్రాధికార సంస్థ నిర్దేశించవలెను మరియు దానిపై సమర్ధ ప్రాధికారి నిర్ణయము అంతిమమైవుండును.

8. ఏదైనా పైపులైనును నిర్వహించుట, పరీక్షించుట, మరమ్మతు చేయుట, మార్చుట లేక తొలగించుటకు లేదా పైపులైనుల వినియోగము కొరకు అవసరమైన ఏదైనా ఇతరమైన దానిని చేయుటకు లేదా పైన పేర్కొనిన ఏవైనా ప్రయోజనములకైన ఏదైనా తనిఖీ చేయుటకు లేదా కొలతలు తీసుకొనుటకు, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వము లేదా రాజ్య ప్రభుత్వము లేదా

తనిఖీ మొదలగు వాటి కొరకు భూమిలో ప్రవేశించుటకు అధికారము.

1. 1977లోని 13వ చట్టపు 8వ పరిచ్ఛేదము ద్వారా 03.02.1977 నుండి చొప్పించబడినది.

సందర్భానుసారముగా కార్పొరేషనుచే ప్రాధికార మొసగబడిన ఎవరైనా వ్యక్తి, పైపులైనులు వేయవలసిన భూమి స్వాధీనదారుకు తగిన నోటీసు ఇచ్చిన మీదట అవసరమగునంత మంది సహాయకులు మరియు పనివారల (కార్మికుల)తో దానిలో ప్రవేశించవచ్చును:

అయితే, అది అత్యవసరమైనదని అట్టి వ్యక్తి సంతృప్తి చెందిన యెడల, ఎట్టి నోటీసును ఈయనవసరము లేదు:

అంతేకాక ఇంకనూ, ఈ పరిచ్ఛేదము క్రింద ఏవైనా అధికారములను వినియోగించునపుడు అట్టి వ్యక్తి లేదా అట్టి వ్యక్తి యొక్క పనివారలు (కార్మికులు) లేదా సహాయకుడు అట్టి భూమికి సాధ్యమైనంత వరకు తక్కువ నష్టము లేదా హాని కలుగునట్లు చూడవలెను.

భూ వినియోగమునకైన నిర్బంధనలు.

9. (1) 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రఖ్యానించబడిన దానికి సంబంధించిన భూమి యొక్క యజమాని లేదా స్వాధీనదారు, 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన తేదీకి ముందు వెంటనే ఏ ప్రయోజనము కొరకు అట్టి భూమిని ఉపయోగించుటకు ఉంచబడినదో, అట్టి భూమిని ఉపయోగించు కొనడానికి హక్కు కల్గి యుండును:

అయితే, 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రఖ్యానించబడిన తరువాత అట్టి యజమాని లేదా స్వాధీనదారు,-

(i) ఏదైనా భవనమును లేదా ఏదైనా ఇతర కట్టడమును నిర్మించరాదు;

(ii) ఏదైనా చెరువును, బావిని, జలాశయమును లేదా ఆనకట్టను నిర్మించరాదు లేదా త్రవ్వించరాదు;

(iii) ఆ భూమిలో ఏదైనా చెట్టును నాటరాదు.

(2) ఏదైనా పైపులైను వేయబడిన భూమి యొక్క యజమానిగాని లేదా స్వాధీనదారుగాని పైపులైనుకు ఏ విధముగాను, ఏ రీతిలోనైననూ నష్టము కలిగించే లేదా నష్టము కలుగజేయు ఏదేని పనిని చేయరాదు లేదా అనుమతించరాదు.

[1][(3) 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రఖ్యానించ బడిన దానికి సంబంధించిన భూమి యజమాని లేక స్వాధీనదారు ఆ భూమిపై,-

(ఎ) ఏదైనా భవనమును లేదా ఏదైనా కట్టడమును నిర్మించిన యెడల; లేదా

(బి) ఏదైనా బావిని, చెరువును, జలాశయమును లేదా ఆనకట్టను నిర్మించిన లేదా త్రవ్వించిన; లేదా

(సి) ఏదైనా చెట్టును నాటిన యెడల,

సమర్థ ప్రాధికార సంస్థచే దరఖాస్తు చేయబడిన మీదట అట్టి భూమి యొక్క స్థానిక పరిమితులు తన అధికారితా పరిధిలోనున్నట్టి జిల్లా న్యాయాధీశుడు తాను సబబని భావించినట్టి విచారణ జరిపిన తరువాత, భవనమును, కట్టడమును, జలాశయమును, ఆనకట్టను లేదా చెట్టును తొలగించవలెను లేదా బావిని లేదా చెరువును పూడ్చివేయునట్లు చూడవలెను మరియు అట్టి తొలగింపునకు లేదా పూడ్చి వేయుటకైన ఖర్చులను అట్టి యజమాని లేదా స్వాధీనదారు నుండి న్యాయస్థానపు డిక్రీ ప్రకారం ఖర్చులను ఎలా వసూలు చేస్తారో అదేవిధంగా వసూలు చేయవలెను.]

---

1. 1977లోని 13వ చట్టపు 9వ పరిచ్ఛేదము ద్వారా 03.02.1977 నుండి చొప్పించబడినది.

నష్ట పరిహారము.

10. (1) ఎవరైనా వ్యక్తి 4, 7 లేదా 8వ పరిచ్ఛేదముల ద్వారా ఒసగబడిన అధికారములను వినియోగించునప్పుడు, పైపులైనును వేయుటకు ప్రతిపాదించిన లేదా వేయుచున్న లేక వేసిన భూమి యందు హితమును కలిగియున్నట్టి ఎవరేని వ్యక్తి ఏదైనా చెరుపు, నష్టము లేదా హానికి గురి అయినపుడు, కేంద్ర ప్రభుత్వము లేదా రాజ్య ప్రభుత్వము లేదా సందర్భానుసారముగ కార్పొరేషను, అట్టి చెరుపునకు లేదా నష్టమునకు లేదా హానికి గురి అయినట్టి వ్యక్తికి నష్టపరిహారమును చెల్లించవలెను మరియు మొదటిగా సమర్థ ప్రాధికార సంస్థ ఆ మొత్తమును నిర్ధారించ వలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద సమర్థ ప్రాధికార సంస్థచే నిర్ధారించబడినట్టి నష్టపరిహార మొత్తము పక్షకారులలోని ఏ ఒకరికైననూ అంగీకారము కానిచో, ఏ ఒక పక్షకారునిచేనైనను, ఆ భూమి లేదా అందులోని ఏదైనా భాగము ఎవరి అధికారితా పరిధిలో ఉన్నదో ఆ జిల్లా న్యాయాధీశుడికి దరఖాస్తు చేసుకున్న మీదట, ఆ జిల్లా న్యాయాధీశునిచే నష్టపరిహార మొత్తమును నిర్ధారించబడవలెను.

(3) సమర్థ ప్రాధికార సంస్థ లేదా సందర్భానుసారముగ జిల్లా న్యాయాధీశుడు, ఉప-పరిచ్ఛేదము (1) లేదా సందర్భానుసారముగా ఉప-పరిచ్ఛేదము (2) క్రింద నష్టపరిహారమును నిర్ధారించుచున్నప్పుడు, ఈ క్రింది కారణాల వలన భూమి యందు హితమును కలిగియున్న ఎవరేని వ్యక్తికి కలిగిన చెరుపు లేదా నష్టమునకైన కారణమును దృష్టి యందుంచుకొనవలెను, అనేవనగా,-

(i) పరిచ్ఛేదము 4, 7, 8ల క్రింద అధికారములను, వినియోగించునప్పుడు ఆ భూమిలో ఉన్నటువంటి చెట్లు లేదా కోతకోయని పైర్లు ఏవైనా ఉన్నచో వాటిని తొలగించినది;

(ii) అట్టి వ్యక్తికి చెందిన లేదా అతని స్వాధీనములో ఉన్న ఇతర భూమిలో నుండి పైపులైను వేయబడిన భూమి తాత్కాలికంగా వేరు పడినది; లేదా

(iii) ఏదైనా ఇతర చర లేదా స్థిరాస్తికి లేదా అట్టి వ్యక్తుల సంపాదనకు ఏదైనా ఇతర రీతిలో ఏదైనా హాని కలిగినది:

అయితే, నష్టపరిహారమును నిర్ధారించుటలో 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన ప్రచురించబడిన తేదీ తరువాత ఆ భూమిపై చేయబడిన ఏదైనా కట్టడము లేదా ఇతర అభివృద్ధి పనులను పరిగణనలోనికి తీసుకొనరాదు.

(4) ఎవరైనా భూ వినియోగదారుని హక్కు, కేంద్ర ప్రభుత్వము, రాజ్య ప్రభుత్వము లేదా సందర్భానుసారముగా కార్పొరేషన్‌లో నిహితమై ఉన్నప్పుడు, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద చెల్లించవలసిన పరిహారము ఏదైనా ఉన్నచో, దానికి అదనముగా 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన ప్రచురించబడిన తేదీన భూమి యొక్క మార్కెట్ విలువపై పది శాతము చొప్పున నష్టపరిహారమును లెక్కించి అట్లు నిహితమైయున్న కారణంగా ఏదైనా రీతిలో ఏ విధంగానైనను ఆ భూమిలోని అనుభవపు హక్కునకు భంగము కలిగించినట్టి యజమానికి లేదా ఎవరైనా ఇతర వ్యక్తికి చెల్లించవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వము, రాజ్య ప్రభుత్వము లేదా సందర్భానుసారముగా కార్పొరేషనుకు ఉండును.

(5) సదరు తేదీన భూమి యొక్క మార్కెట్ విలువ సమర్థ ప్రాధికార సంస్థచే నిర్ధారించబడవలెను మరియు ఆ విధంగా సమర్థ ప్రాధికార సంస్థచే నిర్ధారించబడిన విలువ పక్షకారులలోని ఎవరికైననూ అంగీకారము కానిచో, ఉప-పరిచ్ఛేదము (2)లో నిర్దేశించబడినట్లుగా పక్షకారులలో ఎవరైననూ జిల్లా న్యాయాధీశుడికి దరఖాస్తు చేసుకొనవలెను మరియు జిల్లా న్యాయాధీశునిచే అది నిర్ధారించబడవలెను.

(6) ఉప-పరిచ్ఛేదము (2) లేదా ఉప-పరిచ్ఛేదము (5) క్రింద జిల్లా న్యాయాధీశుడి యొక్క నిర్ణయము అంతిమమైనదై ఉండును.

నష్ట పరిహారము యొక్క జమ మరియు చెల్లింపు.

11. (1) 10వ పరిచ్ఛేదము క్రింద నిర్ధారించబడినట్టి నష్టపరిహార మొత్తమును కేంద్ర ప్రభుత్వము లేదా రాజ్య ప్రభుత్వము లేదా సందర్భానుసారముగా కార్పొరేషన్‌చే విహితపరచబడునట్టి కాలావధి లోపుగా మరియు అట్టి రీతిలో సమర్థ ప్రాధికార సంస్థ జమ చేయవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద విహితపరచబడినట్టి కాలావధి లోపుగా నష్టపరిహారము మొత్తమును జమ చేయకపోయినచో కేంద్ర ప్రభుత్వము, రాజ్య ప్రభుత్వము లేదా సందర్భానుసారముగా కార్పొరేషను, ఏ తేదీన నష్టపరిహారము జమ చేయవలెనో ఆ తేదీ నుండి అసలు జమ చేయవలసిన తేదీ వరకు సంవత్సరమునకు అరు శాతము వడ్డీతో జమ చేయవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద తరువాత కేంద్ర ప్రభుత్వము లేదా రాజ్య ప్రభుత్వము లేదా సందర్భానుసారముగ కార్పొరేషను తరఫున నష్టపరిహారము జమ చేసిన తర్వాత ఎంత త్వరగా అయితే అంత త్వరగా సమర్థ ప్రాధికార సంస్థ హక్కు కల్గిన వ్యక్తులకు నష్టపరిహారమును వెనువెంటనే చెల్లించవలెను.

(4) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జమ చేయబడిన నష్టపరిహారపు మొత్తములో అనేక మంది వ్యక్తులు క్లెయిమ్ చేయుటకు ఆసక్తి చూపుతున్నప్పుడు, సమర్థ ప్రాధికార సంస్థ, తన అభిప్రాయములో నష్ట పరిహారమును తీసుకొనుటకు హక్కు కల్గి ఉండు వ్యక్తులను నిర్ధారించవలెను మరియు ఆ మొత్తమును అందలి ప్రతి ఒక్కరికి చెల్లించవలెను.

(5) నష్టపరిహారమును లేదా అందులోని ఏదైనా భాగము యొక్క పంపకమునకు దానిని లేదా అందులోని ఏదేని భాగమును ఏ వ్యక్తులకు చెల్లించవలెనను దానిపై ఏదేని వివాదము ఏర్పడినచో, సమర్థ ప్రాధికార సంస్థ ఆ భూమి లేదా అందులోని ఏదేని భాగము యొక్క హద్దులు ఎవరి అధికారితా పరిధిలో ఉండినవో ఆ జిల్లా న్యాయాధీశుడికి నిర్దేశించవలెను మరియు దానిపై ఆ జిల్లా న్యాయాధీశుడి యొక్క నిర్ణయం అంతిమమైనదై ఉండును.

12. ఈ చట్టపు ప్రయోజనముల కొరకు సమర్థ ప్రాధికార సంస్థ, ఈ క్రింది విషయములకు సంబంధించి సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద ఒక దావాను విచారించుటలో సివిలు న్యాయస్థానమునకు గల అధికారములన్నింటిని కలిగియుండును, అవేవనగా,-

సమర్థ ప్రాధికారము సివిలు న్యాయస్థానము కొన్ని అధికారములను కలిగి యుండుట. 1908లోని 5వది.

(ఎ) ఏ వ్యక్తినైనను సమను చేయుట మరియు హాజరు అగునట్లు చూచుట మరియు అతనిచే ప్రమాణము చేయించి విచారించుట;

(బి) ఏదైనా దస్తావేజును కనుగొనుట మరియు దాఖలు చేయమని కోరుట;

(సి) అఫిడవిట్లతో సాక్ష్యమును స్వీకరించుట;

(డి) ఏదైనా న్యాయస్థానము లేదా కార్యాలయము నుండి ఏదైనా ప్రభుత్వ రికార్డును అభ్యర్థించుట;

(ఇ) సాక్షులను విచారించుటకై కమీషనును జారీ చేయుట.

13. (1) ఈ చట్టము లేక దాని క్రింద చేయబడిన లేక జారీ చేయబడిన ఏదేని నియమము లేక అధిసూచనను పురస్కరించుకొని సద్భావముతో చేసిన లేక చేయుటకు ఉద్దేశించిన దేనికైనను ఎవరేని వ్యక్తిపై ఎటువంటి దావా, అభియోగము లేదా ఇతర శాసనిక చర్య ఉండరాదు.

సద్భావముతో తీసుకొనిన చర్యలకు రక్షణ.

(2) ఈ చట్టము లేక దాని క్రింద చేయబడిన లేక జారీ చేయబడిన ఏదేని నియమము లేక అధిసూచనను పురస్కరించుకొని సద్భావముతో చేసిన లేక చేయుటకు ఉద్దేశించిన దేనివలననైనను కలిగిన లేక కలుగగల ఏదేని చెరుపు, నష్టము లేక హానికి కేంద్ర ప్రభుత్వము, సమర్ధ ప్రాధికార సంస్థ లేదా ఏదేని రాజ్య ప్రభుత్వము లేదా కార్పొరేషనుపై ఎటువంటి దావా లేదా ఇతర శాసనిక చర్య ఉండరాదు.

సివిలు న్యాయస్థానముల యొక్క అధికారితా పరిధికి ప్రతిబంధకము.

14. ఈ చట్టముచే లేక దాని క్రింద ఒసగబడిన ఏదైనా అధికారమును పురస్కరించుకొని తీసుకొనిన లేక తీసుకొనుటకు ప్రతిపాదించిన ఏదైనా చర్యకు సంబంధించి ఈ చట్టముచే లేక దాని క్రింద సమర్ధ ప్రాధికార సంస్థ నిర్ధారించుటకు అధికారము కలిగియుండు ఏదైనా విషయముపై ఏ సివిలు న్యాయస్థానమునకు ఎట్టి అధికారితా పరిధి ఉండదు మరియు ఏదైనా న్యాయస్థానము లేక ఇతర ప్రాధికార సంస్థ నిషేధాజ్ఞలను మంజూరు చేయరాదు.

[1][శాస్తి]

[1][15. (1) 4వ లేక 7వ పరిచ్ఛేదములు లేక 8వ పరిచ్ఛేదము క్రింద ప్రాధికారమీయబడిన ఏవైనా చర్యలను నిర్వహించు ఎవరైనా వ్యక్తిని ఉద్దేశపూర్వకంగా అడ్డగించు లేదా 4వ పరిచ్ఛేదము క్రింద ఏదైనా కందకమును నింపినను లేక వేయబడిన గుర్తును ఉద్దేశపూర్వకంగా చెరిపివేసినను, ధ్వంసం చేసినను, చెరుపు చేసినను లేక స్థానభ్రంశము చేసినా లేదా 9వ పరిచ్ఛేదము క్రింద నిషేధించబడిన దేనినైనను ఉద్దేశ పూర్వకంగా చేసిన వారెవరైనను ఆరు మాసములకు విస్తరించగల కాలావధికి కారాగారవాసముతోను లేదా జరిమానాతోను లేదా రెండింటి తోను శిక్షింపబడవలెను.

---

1. 2012లోని 9వ చట్టపు 2వ పరిచ్ఛేదము ద్వారా 15 మరియు 16 పరిచ్ఛేదములకు బదులుగా 01.03.2012 నుండి ఉంచబడినవి.

(2) 7వ పరిచ్ఛేదము క్రింద వేసిన ఏదైనా పైపులైనును తొలగించు, ధ్వంసం చేయు, చెరుపు లేదా స్థానభ్రంశమును ఎవరేని వ్యక్తి ఉద్దేశపూర్వకంగా, అనధీకృతంగా అనుసంధానం చేసిన లేదా చేసేందుకు కారణమైనా, లేదా ఏదేని పరికరమును పెట్రోలియం ఉత్పత్తి లేదా ఖనిజములను ఆ పైపులైనుల నుండి తీసుకొనుటకు ఉద్దేశపూర్వకముగా చొప్పించిన లేదా పైపులైనుల ద్వారా జరుగు సరఫరాకు అంతరాయం కలుగ చేసిన వారెవరైనను పది సంవత్సరముల వరకు విస్తరించునట్టి కాలావధికి కఠిన కారావాసముతోను మరియు జరిమానాతో కూడా శిక్షింపబడవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద అపరాధమునకు దోష స్థాపన చేయబడిన ఎవరైనా వ్యక్తి మరల అదే నిబంధన క్రింద చేసిన రెండవ అపరాధమునకు మరియు దరిమిలా చేసిన ప్రతి అపరాధమునకు దోషస్థాపన జరిగినపుడు మూడు సంవత్సరములకు తక్కువ కాని అయితే పది సంవత్సరముల వరకు విస్తరించగల కాలావధికి కఠిన కారాగారవాసముతో శిక్షించబడదగి ఉండ వలెను:

అయితే, న్యాయస్థానము తీర్పులో పేర్కొనబడునట్టి తగిన మరియు ప్రత్యేక కారణముల నిమిత్తము మూడు సంవత్సరముల కంటె తక్కువ కాలావధికి కారాగారవాస శిక్ష విధించవచ్చును.

(4) 7వ పరిచ్ఛేదము క్రింద వేయబడిన ఏదైనా పైపులైనుకు చెరుపు లేదా నాశనము కలిగించు లేదా కలిగించగల ఉద్దేశముతో, పెట్రోలియం ఉత్పత్తులు, ముడి చమురు లేదా వాయువు రవాణాకు ఉపయోగించుచున్న పైపులైనుకు, అగ్ని, ప్రేలుడు పదార్థం లేదా ఇతర విధంగా చెరుపు చేయగల, ధ్వంసము చేయు ఉద్దేశంతో, మరణం కలిగించగల లేదా అట్టి ప్రమాదకరమైన శారీరక గాయాన్ని కలిగించి, తద్వారా మరణానికి దోహదపడే విధంగా వ్యవహరించే ఎవరైనా వ్యక్తి, పది సంవత్సరములకు తక్కువ కాని అయితే

జీవితకాల కారాగారవాసము లేదా మరణము వరకు విస్తరించగల కఠిన కారాగారవాసముతో శిక్షించబడదగి ఉండవలెను.

కొన్ని అపరాధములు సంజ్ఞేయమైనవిగా ఉండుట.

16. క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో (1974లోని 2వది) ఏమి ఉన్నప్పటికిని, 15వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదములు (2), (3) మరియు (4)ల క్రిందికి వచ్చు అపరాధము, ఆ స్మృతి యొక్క అర్థము లోపల సంజ్ఞేయమైనవిగాను మరియు జామీను ఇవ్వదగనివిగాను భావించబడవలెను.

కొన్ని సందర్భములలో రుజువు భారము.

16ఏ. 7వ పరిచ్ఛేదము క్రింద వేయబడిన పైపులైను నుండి అట్టి పెట్రోలియం ఉత్పత్తి దొంగలించబడినదని సబబైన విశ్వాసముతో, 15వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద లేదా ఉపపరిచ్ఛేదము (4) క్రింద ఏదైనా అట్టి అపరాధమును చేయుటలో ఏదైనా పరికరము, వాహనము లేదా ఏదైనా వస్తువుతో ఏదైనా పెట్రోలియం ఉత్పత్తి, ఈ చట్టము క్రింద అభిగ్రహణ చేయబడినపుడు, అవి దొంగిలించబడినవని రుజువు భారము,–

(i) అభిగ్రహణ చేయబడిన ఆస్తి, స్వాధీనమునందు కలిగియున్న వ్యక్తిపై; మరియు

(ii) దొంగలించబడిన ఆస్తి స్వాధీనమునందు గల వ్యక్తి నుండి కాక ఇతర వ్యక్తి నుండి అభిగ్రహణ చేయబడినపుడు దాని యొక్క సొంతదారుగా క్లెయిము చేయు వ్యక్తిపై ఉండును.

ఆస్తి విషయంలో పురోభావన.

16బీ. ఈ చట్టము క్రింద తీసుకొనబడిన ఏదైనా చర్య లేదా ఈ చట్టము క్రింద చేయబడిన ఏదేని పర్యవసానముగానైనను, ఏదైనా పెట్రోలియం ఉత్పత్తి, కార్పొరేషను యొక్క ఆస్తియేనా అనే విషయంలో ప్రశ్న ఉత్పన్నమైన యెడల, అందుకు విరుద్ధముగా రుజువు చూపిననే తప్ప, సదరు పెట్రోలియం ఉత్పత్తి కార్పొరేషనుకు చెందునని న్యాయస్థానము పురోభావన చేయవలెను.

16సీ. (1) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికిని, 15వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద శిక్షించబడదగు అపరాధమునకు ఆరోపణ చేయబడిన వ్యక్తి అభిరక్షయందున్న యెడల ఈ క్రింది వాటిపై తప్ప, జామీనుపై లేదా సొంతబాండుపై విడుదల చేయబడవలెను, జామీనుకు సంబంధించిన నిబంధనలు. 1974లోని 2వది.

(ఎ) అట్టి విడుదలకొరకైన దరఖాస్తును వ్యతిరేకించుటకు పబ్లిక్ ప్రాసిక్యూటరుకు అవకాశము ఇచ్చిననే తప్ప;

(బి) పబ్లికు ప్రాసిక్యూటరు ధరఖాస్తును వ్యతిరేకించినపుడు, మరియు ఆయన అట్టి అపరాధమును చేసి ఉండడని విశ్వసించుటకు సబబైన అధారములు ఉన్నట్లైన మరియు జామీనుపై ఉన్న సమయములో ఆయన ఏదేని అపరాధమును చేయుటకు అవకాశము ఉండదని న్యాయస్థానము సంతృప్తి చెందవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దిష్టపరచబడినట్టి జామీను మంజూరుకు గల పరిమితులు, క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 క్రింద లేదా జామీను మంజూరు చేయుటకు తత్సమయమున అమలునందున్న ఏదైనా ఇతర శాసనములోని పరిమితులకు అదనముగా ఉండును. 1974లోని 2వ చట్టము.

(3) ఈ పరిచ్ఛేదములో ఉన్నదేదియు, క్రిమినలు ప్రక్రియాస్మృతి, 1973 యొక్క 439వ పరిచ్ఛేదము క్రింద, జామీను మంజూరు చేయుటకు ఉన్నత న్యాయస్థానమునకు గల ప్రత్యేక అధికారములపై ప్రభావము చూపదని భావించవలెను.

16డీ. క్రిమినలు ప్రకియా స్మృతి, 1973 యొక్క 438వ పరిచ్ఛేదములో ఉన్నదేదియు, 15వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద శిక్షించదగు అపరాధము జరిగినదనే ఆరోపణపై ఏ వ్యక్తి యొక్క నిర్బంధపు విషయానికి సంబంధించియైనను వర్తించదు.] క్రిమినలు ప్రకియా స్మృతి, 1973 (1974లోని 2వది) యొక్క 438వ పరిచ్ఛేదము వర్తించకుండుట.

నియమములు చేయుటకు అధికారము.

17. (1) కేంద్ర ప్రభుత్వము, ఈ చట్టము యొక్క [1][నిబంధనలను] నెరవేర్చు నిమిత్తము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకముగాను, మరియు పూర్వగామి అధికారము యొక్క సాధారణతకు భంగము కలుగకుండాను, ఈ క్రింది అన్నీ లేక వాటిలోని ఏవైనా విషయములకై అట్టి నియమనములు చేయు వచ్చును, అనేవనగా:-

(ఎ) 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద ప్రచురించబడు అధిసూచన యొక్క సారాంశంలోని ప్రదేశములు మరియు రీతి;

(బి) 11వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నష్టపరిహార మొత్తము జమ చేయబడు సమయము మరియు రీతి.

(3) ఈ చట్టము క్రింద చేయబడిన ప్రతి నియమము అది చేయబడిన తరువాత వీలైనంత వెంటనే అపుడు పార్లమెంటు సమావేశమునందున్నచో ఆ సమావేశములోను అది సమావేశములో లేనిచో అవ్యవహితానంతర సమావేశము లోను దాని యొక్క ప్రతి సదనము సమక్షమున మొత్తం ముప్పై దినముల కాలావధిపాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే సమావేశములో గాని రెండు లేదా అంతకంటే ఎక్కువ అనుక్రమ సమావేశములలోగాని చేరియుండ వచ్చును. [2][అట్లు ఉంచిన ఆ సమావేశమునకు వెనువెంటనే వచ్చు సమావేశము లేదా పైన పేర్కొనబడిన వరుస సమావేశములు ముగియుటకు పూర్వము] రెండు సదనములు ఆ నియమములో ఏదైనా మార్పు చేయుటకు లేదా ఆ నియమమును చేయరాదని అంగీకరించినచో, అటు పిమ్మట అట్లు

---

1. 1977లోని 13వ చట్టపు 10వ పరిచ్ఛేదము ద్వారా "ప్రయోజనములు" అను పదములకు బదులుగా 03.02.1977 నుండి ఉంచబడినది.

2. 1977లోని 13వ చట్టపు 10వ పరిచ్ఛేదము ద్వారా 03.02.1977 నుండి ఉంచబడినది.

మార్పు చేయబడిన రూపములో మాత్రమే అమలు కలిగి ఉండును లేదా సందర్భానుసారం రద్దగును; అయితే అట్టి మార్పు లేదా రద్దు, ఆ నియమము క్రింద లోగడ చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

18. ఈ చట్టము యొక్క నిబంధనలు, భూ ఆర్జనకు సంబంధించి తత్సమయమున అమలునందున్న ఏదైనా ఇతర శాసనమునకు అదనముగా ఉండునేగాని, దానిని న్యూనపరచునవిగా ఉండవు. ఇతర శాసనముల వర్తింపునకు ప్రతిబంధకం కారాదు.